క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ శాంతి

చుంచుపల్లి: ప్రశాంతినగర్ పంచాయతీలో మంగళవారం ఎంపీపీ బాదావత్ శాంతి రూ.4.46 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్, సర్పంచ్ పద్మ, ఎంపీటీసీ భూక్యా రుక్మిణి, ఎంపీఓ సత్యనారాయణ, ఏఈ నాగేందర్, సెక్రటరీ రఘు, స్థానికులు పాల్గొన్నారు.

బీఎంఎస్‌లో చేరిక

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా సెంట్రల్ వర్క్‌షాపు 132 కేవీ సబ్ స్టేషన్, పవర్ హౌజ్‌లోని వివిధ విభాగాలలో పనిచేసే 17 మంది కాంట్రాక్ట్ కార్మికులు మంగళవారం బీఎంఎస్‌లో చేరారు. వారికి నాయకులు కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. జాతీయ కార్యదర్శి పి.మాధవ నాయక్, ప్రభాకర్‌రెడ్డి, పవన్ కుమార్, నాగేశ్వరరావు, నిర్మల పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న శ్రీనివాస్

కొత్తగూడెంఅర్బన్: షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న చలో కలెక్టరేట్ ర్యాలీని విజయవంతం చేయాలని సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 24వ తేదీన చలో కలెక్టరేట్ కార్యక్రమం అనంతరం కలెక్టర్ వినతిపత్రం అందజేయడం జరుగుతుందన్నారు. ప్రధానంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి ఏజెన్సీ ప్రాంతంలో భరోసా లేని ఎస్సీ కులాల బతుకులకు భరోసా కల్పించాలని, ఎస్సీ కులాలు నిరక్షరాస్యులుగా, నిరుపేదలుగా జీవిస్తున్నారని, అందరికీ ఉద్యోగం, ఉపాధి, రాజకీయ అవకాశాలు కల్పించాలనే డిమాండ్‌తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. సమావేశంలో ఎనగంటి కృపాకర్, రజిని, శంకర్, గద్దల బాబూరావు, గాడిద రాఘవులు, వై.సత్యనారాయణ, ఎనగంటి అర్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీని గద్దె దించుదాం..



మాట్లాడుతున్న అన్నవరపు కనకయ్య

ఇల్లెందు: కేంద్రంలోని మోదీ సర్కార్ అనుసరిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ విధానాల వల్ల దేశం అనేక సమస్యల్లో కూరుకుపోతోందని, అలాంటి బీజేపీ సర్కార్‌ను వచ్చే ఎన్నికల్లో అందరూ ఐక్యంగా గద్దె దించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య సూచించారు. మంగళవారం ఇల్లెందులో సీపీఎం ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ సెంటర్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. బీజేపీకి వ్యతిరేకంగా మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం ఈ నెల 17 – 29 వరకు జరగనున్న జన చైతన్య యాత్రలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సభలో ప్రజాస్వామికవాదులు, లౌకికవాదులు, మేధావులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ సభలో సీపీఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య, మండల కార్యదర్శి అబ్దుల్ నబీ, తాళ్లూరి కృష్ణ, మోహన్‌రావు మాట్లాడారు. కార్యక్రమంలో సుల్తానా, లక్ష్మి, ఖాదర్, సర్వన్, రాము, రాందాస్ విజయ, రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

కొత్తగూడెంరూరల్/సుజాతనగర్/జూలూరుపాడు: జీఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురం జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి, సుజాతనగర్ మండలం సింగభూపాలెం, గరీబ్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 9, 10వ తరగతి విద్యార్థులకు, జూలూరుపాడు మండలం కాకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ.. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆదేశానుసారం వీటిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అదనపు నిధుల కోసం నిరీక్షణ!

- రూ.1.50 కోట్ల నిధులతో చేపట్టిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్
- ఆరు నెలలుగా నిలిచిన నిర్మాణ పనులు
- మరో రూ.75 లక్షలు అవసరం



నిలిచిపోయిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ భవన నిర్మాణం

ఇల్లెందు: జీవనోపాధి కోసం ఆయా రంగాల్లో నిలదొక్కుకోవాలనుకునే నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ధ్రువపత్రం అందజేసి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేయతలపెట్టిన నైపుణ్యాభివృద్ధి కోర్సుల నిలయం (స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్) నిర్మాణానికి నిధులు సరిపడక మధ్యలోనే నిలిచిపోయింది. ట్రైనింగ్ ప్రొవైడర్ అంటే సెకండ్ పార్టీ ద్వారా వివిధ ట్రేడ్‌లలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడానికి అనువైన ప్రాంగణంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో మౌలిక సదుపాయాలు, పరికరాలు, సంబంధిత సౌకర్యాలు కల్పించటం కోసం రూ.1.50 కోట్లు నిధులు కేటాయించారు. ఏడాది క్రితం ప్రారంభించి స్లాబ్ లెవల్ వరకు నిర్మాణ పనులు పూర్తి చేశారు. అయితే ఇందులో ఎనిమిది తరగతి గదులు, ఆఫీస్ రూం, ప్రిన్సిపాల్ గది, స్త్రీ, పురుషులకు వేర్వేరుగా టాయిలెట్లు ల్యాబ్‌లు ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే నిధులు సరిపోక పనులు నిలిచిపోయాయి. ఆరు నెలలుగా పనులు జరగడం లేదు. ఇటీవల సీఎం కేసీఆర్ ఇల్లెందు మున్సిపాలిటీకి రూ.25 కోట్లు నిధులు కేటాయించటంతో ఆ నిధుల నుంచి భవనం పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులు రూ.75 లక్షలు కేటాయించారు. మంజూరు కూడా లభించింది. అయితే నిధులు విడుదల కావాల్సి ఉంది.

వృత్తి విద్య శిక్షణ ఇలా...

ప్రతి వ్యక్తికి కొన్ని రంగాల మీద ఆసక్తి ఉంటుంది. విద్యారంగానికి మాత్రమే పరిమితం కాకపోవచ్చు. చదువులో రాణించకపోయినా ఉపాధితో అభివృద్ధి చెందడానికి కొన్ని నైపుణ్యాలను కలిగి ఉంటారు. నైపుణ్య శిక్షణ అనేది సైద్ధాంతిక పరిజ్ఞానాన్ని ఆచరణాత్మక నైపుణ్యాన్ని జోడించి దాని ద్వారా ఒకరి సామర్థ్యాలను పని తీరును అభివృద్ధి చేసుకోవచ్చు. దేశంలో కేవలం 5 శాతం మంది మాత్రమే నైపుణ్యాభివృద్ధి కలిగిన వారు ఉన్నారు.

దీని కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నైపుణ్యాభివృద్ధి సాధించే దిశగా శిక్షణ కేంద్రాలు నెలకొల్పుతోంది. నిరుద్యోగ యువతకు ఆయా రంగాల్లో శిక్షణ ఇప్పించి ప్రోత్సహించాలని నిర్ణయించినప్పటికీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు నిధుల గ్రహణం పట్టింది.

సకాలంలో పూర్తి చేయాలి



స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా యువతకు ఆయా రంగాల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి వైపుకు ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిధులు లేక ఆరునెలలుగా నిర్మాణ పనులు జరగడం లేదు. ఇప్పటికైనా నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలి. నిరుద్యోగులకు ఉపాధి నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఉపయోగపడాలి.

– వి.హరీష్‌గౌడ్, ఏఐవైఎఫ్ నేత, ఇల్లెందు

నిరుద్యోగులకు ఉపయోగపడాలి



నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏ లక్ష్యంతో చేపట్టారో ఆ లక్ష్యం నెరవేరాలంటే తక్షణమే పనులు పూర్తి చేయాలి. వెంటనే ఈ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు కేటాయించిన రంగంలో ఆసక్తి గల యువకులను ఎంపిక చేసి వారికి అవసరమైనన్ని రోజులు శిక్షణ ఇవ్వాలి. ఆయా రంగాల్లో శిక్షణ ఉపాధి ఇచ్చి వారికి జీవనోపాధి చూపించాలి.

– కె.హరికృష్ణ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, ఇల్లెందు

త్వరలో పూర్తి చేస్తాం..



స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు ప్రారంభంలో రూ.1.50 కోట్లు కేటాయించగా అవి సరిపోలేదు. పనులు నిలిచిపోయాయి. ఇటీవల సీఎం కేసీఆర్ మున్సిపాలిటీకి కేటాయించిన రూ.25 కోట్ల నుంచి రూ.75 లక్షలు కేటాయించాము. త్వరలో పూర్తి చేస్తాం. దీని వల్ల నిరుద్యోగుల ఆయా రంగాల్లో సరైన శిక్షణ ఇప్పించే అవకాశం లభిస్తుంది.

– డి.వెంకటేశ్వరరావు, చైర్మన్, ఇల్లెందు మున్సిపాలిటీ

ఇళ్ల పట్టాల కల నెరవేరింది..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరిప్రియ

ఇల్లెందు: ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని ఇళ్ల క్రమబద్ధీకరణ సమస్యకు సీఎం కేసీఆర్ చలువతో హక్కులు లభించాయని ఎమ్మెల్యే హరిప్రియ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఇల్లెందులోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తొలి దశలో 2,019 మంది దరఖాస్తు చేసుకోగా 1,646 మందికి, రెండో దశలో 1,172 మంది దరఖాస్తు చేసుకోగా 851 మందికి పంపిణీ చేసినట్లు తెలిపారు. వివిధ కారణాలతో పంపిణీ చేయని వాటితో పాటు మరో 1100 పట్టాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. జీఓ 76 ప్రకారం సింగరేణి లీజు భూములకు క్రమబద్ధీకరణ మాత్రమే వర్తిస్తుందన్నారు. ఇక 20వ వార్డు కూడా సింగరేణి ఆధీనంలో ఉందని సింగరేణి నుంచి రెవెన్యూ శాఖకు బదలాయింపు జరిగిన వెంటనే వారికి కూడా క్రమబద్ధీకరణ వర్తింపజేస్తామని తెలిపారు. అంతేగాక సత్యనారాయణపురం 1వ వార్డు కూడా గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీలోకి విలీనం అయినందున అక్కడి భూములకు ఈ జీఓ 76 వర్తించదన్నారు. ఇక పట్టణంలో అర్హులైన వారు ఉంటే గడువు పొడిగించినందున వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ అంకుషావలీ, తహసీల్దార్ కృష్ణవేణి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరరావు, కౌన్సిలర్లు సయ్యద్ ఆజమ్, జేకే శ్రీనివాస్, చీమల సుజాత, తోటలలిత శారద, సందా బిందు, మొగిలి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తండా అభివృద్ధికి సహకరిస్తా..



గ్రామస్తులతో మాట్లాడుతున్న కోరం కనకయ్య

ఇల్లెందురూరల్: అమర్‌సింగ్‌తండా గ్రామ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య హామీ ఇచ్చారు. మండలంలోని పోచారం తండా గ్రామపంచాయతీ అమర్ సింగ్ తండా గ్రామంలో మంగళవారం జెడ్పీ చైర్మన్ పర్యటించారు. అసంపూర్తిగా ఉన్న గ్రామదేవతల ఆలయాలను సందర్శించి పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామంలో చాలా ఇళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని డబుల్ బెడ్ రూం ఇళ్ల మంజూరుకు తాను బాధ్యత తీసుకుంటానని చెప్పారు. సర్పంచ్‌గా స్థానికుడైన భీంజీ పట్టుదల, గతంలో ఎమ్మెల్యేగా తన కృషి ఫలితంగానే గ్రామం మీదుగా బీటీరోడ్డు మంజూరైందని గుర్తుచేశారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు గ్రామంలో మట్టి రోడ్లకు జిల్లా పరిషత్ నుంచి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్‌లు పాయం స్వాతి, బానోత్ సంతు, ఎంపీటీసీలు మండల రాముమహేష్, పూనెం సురేందర్, ఆలయ పూజారులు సక్రాం, మోహన్, కోరం సురేందర్, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, తాటి భిక్షం, మూతి కృష్ణ, ధనుంజయ్, సూర్నపాక సత్యనారాయణ, బానోత్ శారద, నాగార్జున్, ప్రసన్నకుమార్, రాజు పాల్గొన్నారు.

క్రికెట్‌లో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి



పోటీలు ప్రారంభిస్తున్న కొత్వాల శ్రీనివాసరావు, పక్కన సీఐ నాగరాజు, జెడ్పీటీసీ వాసుదేవరావు

పాల్వంచరూరల్: క్రికెట్‌లో మన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆకాంక్షించారు. నాగారం గ్రామంలో ప్రీమియర్ లీగ్ జిల్లా స్థాయి క్రికెట్ ఓపెన్ టోర్నమెంట్‌ను డీసీఎంఎస్ వైస్ చైర్మన్, సీఐ నాగరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రికెట్ పోటీలతో క్రీడాకారుని వ్యక్తిగత సామర్థ్యం వెలుగులోకి వస్తుందన్నారు. క్రీడలతో మానసికోల్లాసం, దేహదారుఢ్యం లభిస్తుందన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై మక్కువ చూపాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, రూరల్ ఎస్ఐ జి.శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లెల శ్రీరామ్మూర్తి, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు తోకల రామలింగం, తాళ్లూరి కోమల్ కుమార్, కాటారపు వెంకటేశ్వర్లు, కేసుపాక రవి పాల్గొన్నారు.

నేటి నుంచి కబడ్డీ, వాలీబాల్ పోటీలు

టేకులపల్లి/ఇల్లెందురూరల్: బోడు, కొమరారంలను మండలాలుగా ప్రకటించాలని, ఇల్లెందుని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున దశలవారీ ఆందోళన, నిరసన కార్యక్రమాల్లో భాగంగా వినూత్నంగా కబడ్డీ వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నేత ఎట్టి నరసింహారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇల్లెందు, గుండాల, టేకులపల్లి, ఆళ్లపల్లి మండలాల స్థాయిలో ఈనెల 29న బోడు గ్రామంలో పురుషులకు వాలీబాల్ పోటీలు, ఏప్రిల్ 1న కొమరారంలో మహిళలకు కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 8463979879, 8008136988 నంబర్లలో ఫోన్ సంప్రదించవచ్చని తెలిపారు.

తాగునీటి ఎద్దడిని నివారించండి



రాంపురంలో గ్రామస్తులతో మాట్లాడుతున్న అధికారులు

చుంచుపల్లి: వేసవి దృష్ట్యా గ్రామాల్లో మంచినీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని చుంచుపల్లి ఎంపీడీఓ సకినాల రమేష్ పంచాయతీ సిబ్బందికి సూచించారు. మంగళవారం మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో ఎంపీఓ సత్యనారాయణతో కలిసి విస్తృతంగా పర్యటించారు. తాగునీటి సరఫరాపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఏప్రిల్ 1 నుంచి అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో జన సంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో చలివేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేయాలని చెప్పారు. అవసరమున్న చోట మజ్జిగ ప్యాకెట్లను దాతల ద్వారా సమకూర్చుకోవాలన్నారు. కార్యాక్రమంలో సర్పంచులు, కార్యదర్శులు, స్థానికులు, పంపు ఆపరేటర్లు ఉన్నారు.

వారం రోజులుగా నీటి కష్టాలు



ట్యాంకర్‌తో నీటి సరఫరా చేస్తున్న దృశ్యం

ఇల్లెందు: పట్టణంలోని 5, 6, 7 వార్డులలో వారంరోజులుగా నీటి కష్టాలు ఎదురవుతున్నాయి. మంగళవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఒక్కో వార్డుకు ఒక్కో ట్యాంకర్‌ను పంపించి దాహార్తి తీర్చారు. పట్టణంలోని నంబర్–2 బస్తీలోని మూడు వార్డులకు తీవ్ర నీటి సమస్య తలెత్తింది. ఒకవైపు వాటర్ ట్యాంకు ద్వారా మరోవైపు బోర్‌లైన్ ద్వారా నీటి సరఫరా జరిగేది. ఈ రెండు లైన్లలో తలెత్తిన సమస్య కారణంగా వారం రోజులుగా నీటి సరఫరా నిలిపివేశారు. మిషన్ భగీరథ నీరు అందిస్తున్నామని, పైపు కనెక్షన్ పనుల వల్ల జాప్యం జరుగుతున్నట్లు చెబుతున్నారని, మూడు నెలల కాలంలో మూడోసారి నీటి ఎద్దడి ఏర్పడిందని బస్తీవాసులు తెలిపారు.

రాహుల్‌పై వేటు దేశానికి చేటు



కొత్తగూడెంరూరల్: రైల్వే స్టేషన్ వద్ద నిరసన దీక్షలో కాంగ్రెస్ నాయకులు



ఇల్లెందు: మాట్లాడుతున్న రాంరెడ్డి గోపాల్‌రెడ్డి

ఇల్లెందు: గాంధీ కుటుంబం ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించిందని, ఆ కుటుంబానికి చెందిన రాహుల్ గాంధీని పార్లమెంటు కమిటీ అనర్హత వేటు వేయటం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని దీనిని ఖండిస్తున్నామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఇల్లెందు జగదాంబా సెంటర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో 'సంకల్ప సత్యాగ్రహ'దీక్ష చేపట్టారు. పార్లమెంటులో మోదీ – అదానీల మైత్రిని రాహుల్ గాంధీ వివరించారని, ఈ చర్యను కేంద్రంలోని బీజేపీ తట్టుకోలేకపోయిందన్నారు. 76 ఏళ్ల భారతావనిని 60 ఏళ్ల పాటు కాంగ్రెస్ పాలించిందని, గుండు పిన్ను కూడా లేని ఈ దేశంలో ఎన్నో ఉత్పత్తులు సృష్టించే పరిశ్రమలు స్థాపించిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. ప్రజల కోసం ప్రాణాలను అర్పించే గాంధీ కుటుంబాన్ని రాజకీయంగా ఎదురు లేకుండా తప్పించేందుకు వేటు వేశారని ఆరోపించారు. కార్యక్రమంలో చీమల వెంకటేశ్వర్లు, భూక్యా దళ్‌సింగ్ నాయక్, సుదర్శన్ కోరీ, లింగాల జగన్నాథం, సర్పంచ్ స్రవంతి, తాళ్లగూడెం, బద్యాతండా, సీతంపేట ఎంపీటీసీలు లక్ష్మయ్య, రామకృష్ణ, గుండెబోయిన నాగమణి, డానియేల్, పులి సైదులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెంరూరల్: కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన దీక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఎంతోమంది ఆర్థిక నేరగాళ్లకు మోదీ మద్దతు ఉందన్న విషయం అందరికీ తెలుసన్నారు. రాహుల్ గాంధీపై తప్పుడు కేసులు పెట్టి శిక్ష వేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదంతా బీజేపీ కుట్ర అని ఆరోపించారు. కార్యక్రమంలో మడిపల్లి శ్రీనివాసులు, ఎండీ కరీంపాషా, లోశెట్టి నాగార్జున, అజ్మీర మోహన్, బాలు భద్రరావు, షేక్ సైపుద్దీన్, భిక్షం, జుత్తు శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచరూరల్: రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేసి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడాని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పట్టణంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. నూకల రంగాపురావు, బుద్ధకిషోర్, కొండం వెంకన్న గౌడ్, రామునాయక్, వానపాకుల రాంబాబు, షఫీ, భానుతేజ, సూర్యకిరణ్ పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు సాధనే లక్ష్యం

సూపర్‌బజార్(కొత్తగూడెం): హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు సాధనే లక్ష్యంగా పోరాటాలను ఉధృతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారం కోరుతూ ఆల్ హమాలీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాపితంగా ఆయిదు లక్షల మంది హమాలీలు ప్రభుత్వ, ప్రైవేట్ హమాలీలుగా సివిల్ సప్లయ్, జీసీసీ, చెన్నుపాటి, ఐకేపీ, బెవరేజెస్, ఆర్‌టీసీ, వేర్ హౌజ్, బజారు, సిటీ, మార్కెట్ హమాలీలుగా పనిచేస్తున్నట్లు చెప్పారు. వీరికి సంక్షేమ బోర్డు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. హమాలీ కార్మికులకు భవన నిర్మాణ కార్మికుల మాదిరిగా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి 55 సంవత్సరాలు పైబడిన వారందరికీ నెలకు రూ.6వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఆందోళనా కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డి.వీరన్న, కె.సత్య, నాగరాజు, బర్ల తిరుపతయ్య, గట్టయ్య, రాములు, సాయి, సుబ్రహ్మణ్యం, ఉప్పలయ్య, పోలయ్య, నాగయ్య, నాగరాజు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో...

పాల్వంచ: హమాలీ కార్మికులను పాలకులు పట్టించుకోవడం లేదని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి అనురాధ అన్నారు. మంగళవారం స్థానిక శాస్త్రీ రోడ్ సెంటర్‌లో హమాలీ కార్మికుల సమావేశంలో మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో ఎల్.విశ్వనాథం, ఎండీ రాసుద్దీన్, జె.సీతారామయ్య, ఎ.గట్టయ్య, ఎల్.మారుతీరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై దృష్టి సారించండి

పాల్వంచ: ప్రజలకు హాని కలిగించే విషయాలపై చర్యలు తీసుకోవాలని గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు రమేశ్‌రాథోడ్ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ సీహెచ్.శ్రీకాంత్‌కు గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రమేశ్ రాథోడ్ మాట్లాడుతూ.. పట్టణంలో ఉన్న కోనో కార్పస్ మొక్కలను తొలగించాలని, మిషన్ భగీరథ కోసం తవ్విన పైపులైన్లను సరిచేయాలని, ఫుడ్ సెఫ్టీపై రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. జనావాసాల మధ్య ఉన్న పాత ఇనుప దుకాణాలను దూరంగా తరలించాలని, ప్లాస్టిక్ వ్యర్థాల వాడకంపై చర్యలు తీసుకోవాలని, పందుల నివారణ చేపట్టాలని, డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేయాలని, మున్సిపల్ వ్యర్థం రీసైక్లింగ్‌కు యూనిట్ ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు బాలినేని సత్యనారాయణ, ట్రెజరర్ దాసరి కిరణ్‌కుమార్, సపావట్ బాలకృష్ణ, జనార్ధన్‌రెడ్డి, నాగూర్ వలీ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో మెరుగైన ఆరోగ్యం



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు

ఇల్లెందురూరల్: చిరుధాన్యాలతో మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. ఐసీడీఎస్ ఇల్లెందు ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవాల ముగింపు వేడుకలను మంగళవారం సుదిమళ్ల గ్రామ రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు, బాలింతలు, గర్భిణులు విధిగా చిరుధాన్యాలు తీసుకునేలా కృషి చేస్తామని అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఐసీడీఎస్ అధికారులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పోషకాహారం, తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలకు సంబంధించిన చిత్రపటాలను జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్యలతో కలిసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే ఆహారం పౌష్టిక విలువలతో ఉంటుందని, వాటిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రమోద్, ఎంపీటీసీలు మండల రాము, పూనెం సురేందర్, కోఆప్షన్ గాజీ, డీడబ్ల్యూఓ స్వర్ణలత, పోషణ్ అభియాన్ స్టేట్ అబ్జర్వర్ రాహుల్, కల్పన, రవి, సీడీపీఓ లక్ష్మీప్రసన్న, ఏసీడీపీఓ రత్నకుమారి, విజయకుమారి, సూపర్‌వైజర్లు జ్యోతి, రామకళ, కవిత, లక్ష్మీకుమారి, అన్నపూర్ణ, కొమరమ్మ, సరిత, జయ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెంరూరల్: అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు పోషకాహారం అందించాలని అంగన్‌వాడీ రాష్ట్ర టీం సభ్యులు డాక్టర్ రాహుల్‌సాధు అంగన్‌వాడీ టీచర్లలకు సూచించారు. మంగళవారం పోషణ పక్షంలో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలం లాలుతండా అంగన్‌వాడీ కేంద్రానికి ఆయన వచ్చి, అక్కడి పిల్లలకు ఇస్తున్న పోషకాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లల బరువు, ఎత్తు సరిగా చూడాలన్నారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ స్వర్ణలత లెనినా, సీడీపీఓ కనకదుర్గ, రవికుమార్, అనురాధ, కామినేని బాబు, కవిత పాల్గొన్నారు.


సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి



దీక్ష చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): ఇటీవల జరిగిన పరీక్ష ఫలితాలకు సంబంధించిన ప్రశ్నపత్రాల లీకేజీ విషయంలో సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, పరీక్ష రాసిన నిరుద్యోగులకు భరోసా కల్పించాలని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రశ్న పత్రాల లీకేజీ విషయంలో పరీక్ష రాసిన విద్యార్థులకు తగు న్యాయం చేయాలనే ప్రధాన డిమాండ్‌తో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఒక్కరోజు దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం చేస్తోందని, టీఎస్‌పీఎస్సీలో దాదాపు 300 మంది పనిచేయాల్సిన విభాగంలో 80తో కాలం వెళ్లదీస్తున్నారని, దీని వలన నిరుద్యోగ క్యాలెండర్ విడుదల చేయడం లేదన్నారు. పేపర్ లీకేజీకి పాల్పడిన వారిని గుర్తించి, చర్యలు తీసుకోవాలని నైతిక బాధ్యత వహించి టీఎస్‌పీఎస్సీ చైర్మన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు కాళంగి హరికృష్ణ, బుర్రా వీరభద్రం, సందీప్, బోడ అభిమిత్ర, ఏజే రమేష్, రేపాకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్



ఏమరుపాటుగా వెళ్తే అంతే!



పూడ్చివేయాలని పురప్రజలు, ద్విచక్రవాహనదారులు కోరుతున్నారు.

ద్విచక్రవాహనదారులు ఈ మార్గంలో అత్యంత నిశితంగా రోడ్డును గమనిస్తూ ప్రయాణించాలి లేదంటే గుంతల్లో పడిపోవడమే. జరభద్రం పాల్వంచ పట్టణంలోని పోలీసు పెట్రోల్ బంక్ వద్ద ప్రధాన కూడలిలో నిత్యం రేయింబగవళ్లు రద్దీగా ఉండే మార్గంలో ప్రమాదకరంగా పెద్దగుంత ఏర్పడింది. దానిని పూడ్చాలని మున్సిపల్ అధికారులకు అనేకసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదు. ఇక్కడ పలువురు ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న గుంతను

– పాల్వంచరూరల్

ప్రశ్నించాల్సిన అధికారి : సీహెచ్.శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్
సెల్ నంబర్ : 9849905884